# NATIONAL UNITY DAY- AWARENESS ON SARDAR VALLABHAI PATEL AND OTHER NATIONALIST LEADERS CONTRIBUTION FOR ONENESS IN INDIA.- 31.10.2022


Dr. B. Prasad Babu, Assistant Director, Indira Gandhi National University, Vijayawada Regional Office, said that only when the people of India move forward unitedly will the country's progress be witnessed. National Service Scheme organized National Unity Day in association with NCC Unit in the college premises on 31.10.22(Monday). Dr. Prasad Babu, Assistant Director, Indira Gandhi National University, Vijayawada Regional Office, who was the keynote speaker for the meeting said that by 15th August, 1947, many kingdoms in India even after India's independence continued to administer their provinces independently from the central government. It was Sardar Vallabhai Patel who made an unprecedented effort regarding this kind of merger of kingdoms. As the first Union Home Minister and Deputy Prime Minister, Patel rendered his services for the unity and development of India. National Unity Day is celebrated every year on his birth anniversary to commemorate the services of that great man. College Principal Dr. V Narayana Rao, who presided over the meeting, said that the role played by the first Union Home Minister Sardar Vallabhai Patel in protecting India's sovereignty was remarkable. After that, a unity ceremony was held with the students. NSS Program Officer Unit-1 Sri V Seshagiri Rao and NCC Officer Vijaya Bhaskar conducted the programme. Vice Principal Sri PL Ramesh, Dr Venkateswara Rao, Junior College In-charge Principal Dr T Bhagya Kumar, NSS Officers Sri D Pawan Kumar, Sri N Sambasivarao and others also participated in the programme.

<u>PHOTOS AND PAPERCLIPPINGS</u>












ఈనాడు
epaper.eenadu.net

## ఐక్యతతోనే దేశాభివృద్ధి

**చిట్టినగర్, న్యూస్‌టుడే :** భారతదేశ ప్రజలు ఐక్యతతో ముందుకు సాగినప్పుడే దేశం అన్ని రంగాల్లో ఎదుగుతుందని ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం(ఇగ్నో) విజయవాడ ప్రాంతీయ సహాయ సంచాలకుడు బి.ప్రసాద్ బాబు అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సీసీ విభాగాల ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సంస్థానాల విలీనానికి సంబంధించి అపూర్వమైన కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభ్ భాయి పటేల్ అన్నారు. భారతదేశ ఐక్యత కోసం విశేషమైన సేవలు అందించారని కొనియాడారు. ఆయన సేవలను స్మరించుకుంటూ ప్రతి ఏటా జయంతి రోజున జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. కళాశాల ప్రిన్సిపల్ వీ.నారాయణరావు మాట్లాడుతూ భారతీయులందరు కలిసి ముందుకు సాగాలని పటేల్ ఆకాంక్షించారన్నారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులతో ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. వైస్ ప్రిన్సిపల్స్ ఎం.వెంకటేశ్వరరావు, పీఎల్.రమేష్, జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డి.భాగ్యకుమార్, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు వీఎస్.రావు, పవన్‌కుమార్, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ఇగ్నో సహాయ సంచాలకులు ప్రసాద్‌బాబు, హాజరైన అధ్యాపకులు, విద్యార్థులు

Date : 01/11/2022 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR ) PageNo : 06

సాక్షి

## ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యం



డాక్టర్ ప్రసాద్‌బాబు

**వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ):** భారతీయులందరూ కుల మతాలు ప్రాంతీయ విభేదాలు పక్కనపెట్టి ఐక్యంగా ముందుకు సాగినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమని ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) విజయవాడ రీజనల్ సెంటర్ సహాయ సంచాలకులు డాక్టర్ బి. ప్రసాద్‌బాబు అన్నారు. కేబీఎన్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సీసీ విభాగాల ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఆ కళాశాల ప్రాంగణంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ముఖ్య వక్తగా హాజరైన డాక్టర్ ప్రసాద్‌బాబు మాట్లాడుతూ 1947 ఆగస్టు 15 నాటికి భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించినా అనేక రాజ్యాలు దేశంలో కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేకుండా పరిపాలన కొనసాగించాయన్నారు. ఆ రాజ్యాల విలీనానికి సంబంధించి అపూర్వమైన కృషిసల్పిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్‌పటేల్ అని కొనియాడారు. తొలి కేంద్ర హోం మినిస్టర్‌గా, ఉపప్రధానిగా భారతదేశ ఐక్యత, అభ్యున్నతి కోసం పటేల్ విశేషమైన సేవలందించాలని చెప్పారు. ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ ప్రతి ఏటా ఆయన జయంతి రోజున జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ భారతదేశ సార్వభౌమాధికారాన్ని పరిరక్షించే క్రమంలో తొలి కేంద్ర హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్‌పటేల్ నిర్వహించిన పాత్ర అమోఘమన్నారు. ఆ సేతు హిమాచలం ఐక్యంగా ఉండాలని. భారతీయులందరూ కలిసి ముందుకు సాగాలని సర్దార్ పటేల్ ఆకాంక్షించారన్నారు. అనంతరం విద్యార్థులతో ఐక్యత ప్రజ్ఞత చేయించారు. తొలుత సభకు ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యూనిట్ -1 వీఎస్‌రావు స్వాగతం పలకగా, ఎన్‌సీసీ ఆఫీసర్ కేపీటీ విజయభాస్కర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైస్‌ప్రిన్సిపల్ పీఎల్ రమేష్, డాక్టర్ వెంకటేశ్వరరావు, కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ టి.భాగ్యకుమార్, ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్స్ డీ.పవన్‌కుమార్, ఎన్.సాంబశివరావు పాల్గొన్నారు.

Date: 01/11/2022, Edition: Vijayawada(Vijayawada West),
Source : https://epaper.sakshi.com/

ఆంధ్రప్రభ

# భారతదేశ ఐక్యతతోనే అభ్యున్నతి

## డా.బీ.ప్రసాద్‌బాబు



మాట్లాడుతున్న డా. బీ. ప్రసాద్‌బాబు

**వన్‌టౌన్, అక్టోబర్ 31 (ప్రభన్యూస్):** భారతదేశ ప్రజలు ఐక్యంగా ముందుకు సాగినప్పుడే దేశ అభ్యున్నతి సాక్ష్యం అవుతుందని ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం విజయవాడ ప్రాంతీయ కార్యాలయం సహాయ సంచాలకులు డాక్టర్ ప్రసాద్ బాబు అన్నారు.

కాకరపర్తి భావనారాయణ కళాశాల జాతీయ సేవా పథకం, ఎన్సిసి విభాగాల ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఆ కళాశాల ప్రాంగణంలో సోమవారం నిర్వహించారు. జరిగిన సభలో ముఖ్య వక్తగా హాజరైన డాక్టర్ ప్రసాద్ బాబు మాట్లాడుతూ 1947 ఆగస్టు 15 నాటికి భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిన అనేక రాజ్యాలు దేశంలో కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేకుండా పరిపాలన కొనసాగించాయన్నారు. రాజ్యాల విలీనానికి సంబంధించి అపూర్వమైన కృషి సల్పిన మహనీయుడు పటేల్ అని చెప్పారు. తొలి కేంద్ర హోం మినిస్టర్ గా, ఉప ప్రధానిగా భారతదేశ ఐక్యత కోసం, అభ్యున్నతి కోసం పటేల్ శేషమైన సేవలు అందించారన్నారు.

సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి నారాయణరావు మాట్లాడుతూ భారతదేశ సార్వభౌమాధి కారాన్ని పరిరక్షించే క్రమంలో పటేల్ నిర్వహించిన పాత్ర అమోఘమన్నారు. భారతీయులందరూ కలిసి ముందుకు సాగాలని పటేల్ ఆకాంక్షించారన్నారు. దానికోసం జీవితచరమాంకం వరకు పాటు పట్టారన్నారు. అనంతరం విద్యార్థులతో ఐక్యత ప్రజ్ఞతను నిర్వహించారు. తొలుత సభకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యూనిట్ -1 వి శేషగిరిరావు స్వాగతం పలకగా, ఎన్సిసి ఆఫీసర్ విజయ భాస్కర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ పి ఎల్ రమేష్, డాక్టర్ వెంకటేశ్వరరావు, జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ టి భాగ్య కుమార్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్ డి పవన్ కుమార్, ఎన్ సాంబశివరావు పాల్గొన్నారు.

Date: 01/11/2022, Edition: Vijayawada, Page: 2
Source : https://epaper.prabhanews.com/